**09 T**

# TELUGU (SECOND LANGUAGE)

## తెలుగు (ద్వితీయ భాష)

## మాదిరి ప్రశ్నపత్రము-2 : 2025-26

**సమయం : 3 గం. 15 ని॥** **గరిష్ఠ మార్కులు : 100**

సూచనలు :

1. ప్రశ్న పత్రంలో నాలుగు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్న పత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3 గం॥ సమయం కేటాయించబడింది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రం [Main Answer Book] లోనే రాయాలి.
4. సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

### విభాగము-I

**1. ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 మార్కులు**

ధర్మరాజు వేద వేదాంగాలు అధ్యయనం చేసి రాజసూయాది సత్క్రతువులు సాగించినవాడు. చతురంగ బల సమన్వితుడు అయినా శాంతంగా తమ రాజ్యం తమకు లభిస్తే యుద్ధం అవసరం లేదు అంటున్నాడు. తాత తండ్రులు నేర్పిన క్షాత్ర ధర్మాన్ని కాదంటావా ? శత్రువులకు భయపడి పారిపోవడం వీర ధర్మమా ! అదేదో నువ్వు చెబితే వినాలని కుతూహలపడుతున్నాను. ప్రజల ధర్మమార్గం తప్పకుండా చూడవలసిన ప్రభువు తాను ముందుగా ధర్మవర్తనుడు కావాలి. ధర్మవ్రతులనే న్యాయాధిపతులుగా నియోగించాలి. క్రూరలను దండించాలి. కౌరవులు చేయని క్రూర కార్యం లేదు.

**ప్రశ్నలు :**

అ) ధర్మరాజు ఏమి కోరుకుంటున్నాడు ? **2 మా**

ఆ) ప్రభువు ఎలా ఉండాలి ? **1 మా**

ఎ) ధర్మవర్తనుడై బి) అధర్మవర్తునుడై సి) క్రూరుడై డి) రాక్షసుడై

ఇ) క్రూర కార్యం చేసేది ఎవరు ? **1 మా**

ఎ) కౌరవులు బి) పాండవులు సి) గంధర్వులు డి) కిన్నెరలు

ఈ) శాశ్వతం వ్యతిరేకపదం రాయండి **1 మా**

ఎ) శాంతం బి) అశాశ్వతం సి) అంధకారం డి) వెలుగు

**2. ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 మార్కులు**

బ్రతుకవచ్చుగాక బహుబంధములైన
వచ్చుగాక లేమి వచ్చుగాక
జీవధనములై జెడుగాక పడుగాక
మాట దిరుగులేరు మానధనులు

**ప్రశ్నలు :**

అ) మాట తిరుగులేనివారు ఎవరు ? **2 మా**

ఆ) బంధనములు అనగా ఏమిటి ? **1 మా**

ఎ) కష్టాలు బి) లేములు సి) కలిములు డి) ఓర్పులు

ఇ) లేమి వ్యతిరేకపదం రాయండి. **1 మా**

ఎ) కలిమి బి) కలహం సి) కవిత్వం డి) కష్టం

ఈ) "ధనము" లఘువులు, గురువులు గుర్తించండి. **1 మా**

ఎ) UII బి) III సి) UUU డి) IUI

**3. ఈ క్రింది పేరా చదివి, ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి. 5 మార్కులు**

దశరథుడు ధర్మపరాయణుడు పుత్రులు లేరనే బాధ నిత్యం దశరథుని, అతిని ముగ్గురు భార్యలను కలచివేస్తూ ఉండేది. అందుకు ఋష్యశృంగుడు అనే ముని చేత పుత్రకామేష్ఠియాగం జరిపించుకుంటే సంతానం కలుగుతుందని తెలిసి యాగాన్ని పూర్తి కలిగాడు. అందులో రాముడు పెద్దవాడు. లక్ష్మణ, భరత, శతృఘ్నులు రాముని సోదరులు. సోదరులు నలుగురు ఐక్యమత్యంగా తండ్రి ఆజ్ఞను అనుసరిస్తూ లోకానికి ఆదర్శంగా నిలిచారు.

**ప్రశ్నలు :**

అ) ధర్మం పదానికి వ్యతిరేక పదం రాయండి. **2 మా**

ఆ) "ముని" పదానికి వ్యుత్పత్త్యర్థాన్ని రాయండి. **1 మా**

ఎ) మౌనం కలవాడు బి) కోపం గలవాడు సి) కోపం లేనివాడు డి) ఏమీ కాదు

ఇ) నలుగురు కుమారులు సమాస పదాన్ని గుర్తించి రాయండి. **1 మా**

ఎ) ద్విగు బి) ద్వంద్వ సి) షష్ఠీ డి) ద్వితీయ

ఈ) "కుమారుడు" పదానికి బహువచనం గుర్తించి రాయండి. **1 మా**

ఎ) కుమారులు బి) కుమార్తెలు సి) కన్యలు డి) దుహితలు

**4. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. 5 మార్కులు**

వ్యాస మహర్షి సంస్కృత భాషలో మహాభారతాన్ని రచించారు. మహాభారతంలో మొత్తం 18 పర్వాలు ఉన్నాయి. తెలుగులో మహాభారతాన్ని కవిత్రయం అనువదించారు. కవిత్రయంలో మొదటివాడు నన్నయ. రెండవవాడు తిక్కన. చివరివాడు ఎఱ్ఱన. తిక్కన మహాభారతవంలోని 18 పర్వాలను అనువదించాడు. మహాభారతం పంచమ వేదంగా కీర్తి పొందింది. నన్నయకు "ఆదికవి" అనే బిరుదు కూడా ఉంది.

**ప్రశ్నలు :**

అ) తెలుగులో ఆదికవి ఎవరు ? **2 మా**

ఆ) వ్యాసుడు మహాభారతాన్ని ఏ భాషలో రాశాడు ? **1 మా**

ఎ) హిందీ బి) సంస్కృతం సి) తెలుగు డి) ఉర్దూ

ఇ) పంచమ వేదంగా కీర్తి పొందిన గ్రంథమేది ? **1 మా**

ఎ) రామాయణం బి) మహాభారతం సి) భాగవతం డి) వేదాలు

ఈ) కవిత్రయంలో రెండవవాడు ఎవరు ? **1 మా**

ఎ) నన్నయ బి) తిక్కన సి) ఎఱ్ఱన డి) మల్లన్న

**5. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 మార్కులు**

కష్టపెట్టబోకు కన్నతల్లి మనస్సు
నష్టపెట్టబోకు నాన్న పనులు
తల్లిదండ్రులన్న దైవ సన్నిభులురా !
లలిత సుగుణజాల తెలుగుబాల !

ప్రశ్నలు :

అ) ఎవరి మనస్సు కష్టపెట్టకూదు ? **2 మా**

ఆ) ఎవరి పనులుకు నష్టం కలిగించకూడదు ? **1 మా**

ఎ) తండ్రి బి) తల్లి సి) శత్రువు డి) విరోధి

ఇ) దైవ సమానులు ఎవరు ? **1 మా**

ఎ) భార్య పిల్లలు బి) తల్లిదండ్రులు సి) అన్నదమ్ములు డి) స్నేహితులు

ఈ) పై పద్యం ఏ శతకంలోనిది ? **1 మా**

ఎ) వేమన బి) భాస్కరా సి) తెలుగు బాల డి) తెలుగు పూలు

**6. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. 5 మార్కులు**

భక్తి రసామృతంగా భాగవతాన్ని మలచిన పోతన సహజకవిగా సుప్రసిద్ధుడు. 15వ శతాబ్దానికి చెందిన పోతన ఒక చేత హలం, మరోచేత కలం పట్టి, సస్యక్షేత్రాన్ని, సాహితీక్షేత్రాన్ని సంపన్నం చేసిన కృషీవలుడు. ఆంధ్ర మహాభాగవతం, నారాయణ శతకం, భోగినీ దండకం, వీరభద్ర విజయం. ఈయన రచనలు.

ప్రశ్నలు :

అ) సహజకవిగా సుప్రసిద్ధ చెందిన కవి ......................

ఆ) 15వ శతాబ్దానికి చెందిన కవి ఎవరు ?

ఇ) పోతన ఒకచేత హలం, మరో చేత ఏమి పట్టుకున్నారు ?

ఈ) 'భోగినీ దండకం' రచయిత ఎవరు ?

**7. క్రింది వాక్యాలు ఆధారంగా కవి పరిచయాన్ని నిర్మించండి. 5 మార్కులు**

అ) ఆధునిక కాలంలో భారతాన్ని రచించినది ఎవరు ?

ఆ) ఉషశ్రీ పూర్తి పేరు ఏమిటి ?

ఇ) ఉషశ్రీ గారు ఎక్కడ జన్మించారు ?

ఈ) సంజయ రాయబారం పాఠ్యభాగ రచయిత ఎవరు ?

ఉ) ఆకాశవాణిలో ధారావాహికంగా ప్రసారమయి అశేష పాఠకుల ఆదరణం పొందిన రచన ఏది ?

(లేదా)

అ) దేవులపల్లి రామానుజరావు గారు ఎక్కడ జన్మించారు ?

ఆ) దేవులపల్లి రామానుజరావు గారు ఎన్ని గ్రంథాలు రచించారు ?

ఇ) దేవులపల్లి రామానుజరావు గారు ఏ రంగానికి సేవ చేసేవారు.

ఈ) దేవులపల్లి రామానుజరావు గారు ఏ ఉద్యోగాల జోలికి పోలేదు ?

ఉ) దేవులపల్లి రామానుజరావు గారు రచించిన ఒక గ్రంథం పేరు ?

## విభాగము-II

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు వ్రాయండి.** **4 × 4 = 16 మా.**

8. పరహితునకు ఎదురులేదు అని ఎందుకు అంటారు ?

(లేదా)

మీరు చూసిన వివాహ ఘట్టం గురించి రాయండి.

9. రాయభారం అంటే ఏమిటి ? యుద్ధ నివారణ కోసం రాయబారిగా వెళ్ళేవారికి ఉండాల్సిన లక్షణాలు ఏవి ?

(లేదా)

అవసరమయినపుడు చెప్పే మంచి మాట ఎంతో మంచి చేస్తుంది ? అర్థవంతంగా వివరించండి.

10. జానపద సంగీతాన్ని దేశ సంగీతమని ఎందుకన్నారు ?

(లేదా)

కన్నన్ స్థానంలో నువ్వుంటే ఏం చేస్తావు ?

11. రామదాసు చెర నుండి ఎలా బయటపడ్డాడు ?

(లేదా)

బిస్మిల్లా ఖాన్‌కు దివ్యదర్శనమైన విధం తెల్పండి.

## విభాగము-III

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానము వ్రాయండి.**

**1 × 8 = 8 మా.**

12. "నవోదయం" అనే శీర్షికను, ఈ పాఠానికి తగిన విధంగా ఉందా ? వివరించండి.

(లేదా)

మీరు ఎవరిని ప్రత్యక్షదైవాలుగా భావిస్తారు ? ఎందుకు ? సొంతమాటల్లో రాయండి.

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానము వ్రాయండి.**

**1 × 8 = 8 మా.**

13. "వర విక్రయం" నాటకంలోని లింగరాజు పాత్ర స్వభావం రాయండి.

(లేదా)

జానపద నృత్య సంగీతాల్లో గొప్పదనాన్ని వివరించి రాయండి.

## విభాగము-IV

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానము వ్రాయండి.**

**1 × 8 = 8 మా.**

14. ఆటల ప్రయోజనం గురించి మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

యుద్ధం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ శాంతిని కాంక్షించాలని తెలిపేలా దినపత్రికకు ఒక లేఖ రాయండి.

15. జాతీయ సమైక్యతపై ఒక వ్యాసం రాయండి. **10 మా.**

**(లేదా)**

వార్తాపత్రికలు అనే విషయంపై ఒక వ్యాసం రాయండి.

## విభాగము-V

**ఈ కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి. 15 × 1 = 15 మా**

16) ప్రాలు ఉడికితేనే అన్నం అవుతుంది. (గీత గీసిన పదము యొక్క అర్థాన్ని ఇచ్చిన పదాలలో గుర్తించి వ్రాయండి)
   అ) పాలు ఆ) బియ్యం ఇ) పెరుగు

17) జబీనా పాఠం చదివింది. (ఈ వాక్యం ఏ కాలానికి చెందినదో గుర్తించి వ్రాయండి)
   అ) వర్తమానకాలం ఆ) భూతకాలం ఇ) భవిష్యత్కాలం

18) రహీం వేగంగా పరిగెత్తగలడు. (ఈ వాక్యం ఏ అర్థాన్ని తెలిపే సామాన్య వాక్యమో గుర్తించి వ్రాయండి)
   అ) ప్రశార్థక వాక్యం ఆ) సామర్థ్యార్థక వాక్యం ఇ) నిషేధార్థక వాక్యం

19) కరంతో రాస్తున్నాను. (గీత గీసిన పదానికి ఈ కింది వానిలో సరిపోయే పర్యాయ పదాన్ని గుర్తించి వ్రాయండి)
   అ) చేయి, హస్తం ఆ) కారం, చేదు ఇ) కర్ర, కారు

20) పిల్లలు కథలు బాగా చదువుతారు. (గీత గీసిన పదానికి కింద ఇచ్చిన పదాలలో వికృతం పదం గుర్తించి వ్రాయండి)
   అ) కత ఆ) వథ ఇ) వృథ

21) విద్దె ప్రతి ఒక్కరి అవసరం. (గీతగీసిన పదానికి కింద ఇచ్చిన పదాలలో ప్రకృతి పదాన్ని గుర్తించి వ్రాయండి)
   అ) గద్దె ఆ) విద్య ఇ) మిద్దె

22) తొలి కోడి కూసింది. (ఈ వాక్యంలోని నామవాచక పదాన్ని గుర్తించి వ్రాయండి)

అ) నామవాచకం ఆ) సర్వనామము ఇ) క్రియ

23) కుర్చీ మీద పుస్తకం ఉంది. (గీత గీసిన పదానికి బహువచన రూపాన్ని గుర్తించి వ్రాయండి)

అ) పుస్తకాలు ఆ) కలములు ఇ) పలకలు

24) పాఠం చదివావా ? (ఈ వాక్యం ఏ పురుషకు చెందినదో గుర్తించి వ్రాయండి)

అ) ఉత్తమ పురుష ఆ) మధ్యమ పురుష ఇ) ప్రథమ పురుష

25) "నీటికి నిలయమైనది" – అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని గుర్తించి వ్రాయండి)

అ) నది ఆ) చెరువు ఇ) తోయధి

26) నల్ల పిల్లి మెల్లగా బల్లకిందికి వెళ్ళి చల్లని చల్ల తాగింది. (ఇది ఏ అలంకారానికి చెందినవో గుర్తించి రాయండి)

అ) అంత్యానుప్రాస ఆ) వృత్త్యానుప్రాస ఇ) ఛేకానుప్రాస

27) సీత డబ్బును బ్యాంకులో దాచుకుంది. (గీత గీసిన పదానికి ఏ విభక్తి ప్రత్యయం తెలుపండి)

అ) ప్రథమా విభక్తి ఆ) ద్వితీయా విభక్తి ఇ) షష్ఠీ విభక్తి

28) 'పంచ పాండవులు' (ఇది ఏ సమాస పదమో గుర్తించండి)

అ) ద్వంద్వ ఆ) ద్విగు ఇ) బహువ్రీహి

29) 'మహర్షి' (ఈ పదాన్ని కలిపి రాయండి)

అ) మహా + ఋషి ఆ) మహా + అర్షి ఇ) మ + ఋషి

30) అసత్యం (గీత గీసిన పదానికి వ్యతిరేక పదం రాయండి)

అ) సత్యం ఆ) సత్తు ఇ) సన్నని

★ ★ ★